క్లుప్తంగా

విద్యార్థులకు క్విజ్ పోటీలు



క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గంగాధర: మండలంలోని ఒద్యారం ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏనుగు ప్రభాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందించేందుకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో మాస్టర్‌గా ప్రతిభారాణి వ్యవహరించగా అస్మిత జట్టు మొదటి స్థానంలో, నవ్య జట్టు రెండోస్థానంలో నిలిచారు.

దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి: పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్వాతి కోరారు. కళాశాలలోని సీఈసీ విభాగంలో ఏడు ఎస్సీ, ఓసీ, ఎస్టీ ఒక్కో సీటు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు వెంటనే కళాశాలలో సంప్రదించాలన్నారు.

అనాథలకు ఆర్థికసాయం

వీణవంక: మండలంలోని బొంతుపల్లి గ్రామంలో తల్లిదండ్రులు మృతిచెందగా అనాథలుగా మారిన ఇద్దరి పిల్లలకు వీణవంకకు చెందిన ట్యూరిటో, యుప్‌టీవీ సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. శ్రీరాముల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో, భార్య ఏడాది క్రితం మృతిచెందింది. దీంతో పిల్లలు శ్రీరాముల రమ్య, రాజ్‌కుమార్ అనాథలయ్యారు. ఉదయానందర్‌రెడ్డి తన అనుచరులతో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. రాజ్‌కుమార్‌కు ప్రతినెలా రూ.వెయ్యి చొప్పున స్కాలర్‌షిప్ అందించనున్నారు. మాజీ సర్పంచ్ మహంకాళి రాజ్‌కుమార్, చదువు శంకర్ రెడ్డి, దాసారపు లోకేశ్, అమృత ప్రభాకర్, సమిండ్ల చిట్టి, వంశీకృష్ణ, పస్తం కుమార్, తళ్లపల్లి కుమారస్వామి, ప్రశాంత్ ఉన్నారు.

అధికారంలోకి రాగానే రుణమాఫీ



గంగాధర: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మధురానగర్, పత్తికుంటపల్లి గ్రామాల్లో నాయకులతో కలిసి శనివారం ప్రచారం నిర్వహించారు. నాయకులు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సంధ్య కరుణాకర్, గంగన్న, మహేశ్, యగ్నేష్, వీరేశం, సుదర్శన్, భాస్కర్, రాజశేఖర్ రెడ్డి, శంకరయ్య, లక్ష్మణ్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై ఫిర్యాదు

శంకరపట్నం: మండలంలోని తాడికల్ సహకార సంఘం భవన నిర్మాణ పనుల్లో అవకతవకలు జరిగాయని శనివారం జిల్లా సహకార సంఘం అధికారికి ఎనిమిది మంది సభ్యులు ఫిర్యాదు చేశారు. భవన నిర్మాణ ఖర్చుల వివరాలు తెలపడం లేదని, ఇటీవల జరిగిన సమావేశంలో ప్రశ్నించినట్లు వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డితో పాటు ఏడుగురు సభ్యులు ఆరోపించారు. దీంతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు

వీణవంక: రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాసాడి శ్రీధర్‌రావు, చొప్పరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బేతిగల్‌లో వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

'సరస్వతి'లో నో బ్యాగ్ డే

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామ సరస్వతి పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ, నిత్యం విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారని, నో బ్యాగ్ డేతో విద్యార్థులకు కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్లు పాల్గొన్నారు.

సన్మానం

జమ్మికుంట: మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన పింగిళి రాకేశ్ ఫిషర్ మెన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకాగా నాయకులు సన్మానించారు. పట్టణంలో కాంగ్రెస్ టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి, సీనియర్ నాయకులు పూదరి శివకుమార్‌గౌడ్, పుల్లూరి సదానందం శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- ఊరూరా 'కోటి వృక్షార్చన'
- మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు

మానకొండూర్: ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండలంలోని ఈదులగట్టెపల్లిలో ఎమ్మెల్యే మొక్క నాటి మాట్లాడారు. అడవులు అంతరించి పోతున్నందున మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీడీవో దివ్య దర్శన్‌రావు, సర్పంచ్ సరిత రాఘవరెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకోసం మొక్కలు నాటాలి

హుజూరాబాద్ : భవిష్యత్తు తరాలకోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ కోరారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధి కేసీ క్యాంపులోని ఏసీపీ కార్యాలయం పరిధి ఖాళీ స్థలంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కార్యాలయ మేనేజర్ రాం మోహన్ రాయ్, ఇన్‌చార్జి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ సాంబరాజు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనపల్లిలో..

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి జెడ్పీ పాఠశాల ఆవరణలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు రాజమౌళి ఆధ్వర్యంలో విద్యార్థులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. గ్రామంలోని పలు రోడ్లకిరువైపులా ఈజీఎస్ కూలీలు దాదాపు 200 మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కానుగంటి భూంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి, సీఏలు జ్యోతి, రజిత, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం, తదితరులు పాల్గొన్నారు.



మానకొండూర్ : మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

హరితహారంలో భాగస్వాములవ్వాలి

రామడుగు: కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ కోరారు. మండలకేంద్రంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, ఏపీవో రాధ, సర్పంచ్ పంజాల ప్రమీల, మాజీ సర్పంచ్ జగన్ మోహన్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో..

జమ్మికుంట: మున్సిపల్ పరిధి, మండలంలోని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కమిషనర్ శ్రీ నివాస్, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఎంపీపీ దొడ్డె మ మత, జెడ్పీటీసీ శ్రీ రాంశ్యామ్, ఆయాగ్రామాల స ర్పంచులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మనపల్లి, చిన్న పాపయ్యపల్లిలో..

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని తుమ్మనపల్లి, చిన్న పాపయ్యపల్లి గ్రామాల్లో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రతాప రెడ్డి, దేవేంద్ర, ఎంపీవో సురేందర్ ,గ్రామ కార్యదర్శులు, ఇన్‌చార్జి ఏపీవో, జీపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంటలో...

ఇల్లందకుంట: కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండలవ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. ఏపీవో రవి మాట్లాడుతూ జీవకోటికి మూలాధారం చెట్లే అన్నారు. బూజునూరులో ఎంపీపీ సరిగొమ్ముల పావని మొక్కలు నాటారు.



హుజూరాబాద్ : మొక్కలు నాటుతున్న అధికారులు



చిగురుమామిడి : బొమ్మనపల్లి జెడ్పీ పాఠశాలలో



ఇల్లందకుంట : మొక్క నాటుతున్న ఎంపీపీ పావని

ఇప్పలపల్లిలో

శంకరపట్నం: మండలంలోని ఇప్పలపల్లిలో ఎంపీడీవో బసరుద్దీన్, సర్పంచ్ సంపత్, ఏపీఎం శారద మొక్కలు నాటారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో గ్రామాలు

- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిగురుమామిడి: ఏళ్ల తరబడి నిరాదరణకు గురైన గ్రామాలు నేడు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఆయాగ్రామాల్లో రూ.9.44 కోట్ల విలువగల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయా కార్యక్రమాల్లో మాట్లాడారు. మండలానికి మరో రూ.8 కోట్లు అభివృద్ధి పనుల కోసం మంజూరైనట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మండలపరిషత్ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ఆయా గ్రామా ల సర్పంచులు పెద్దపల్లి భవాని అరుస్‌కుమార్, మమత శ్రీనివాస్, జక్కుల రవి, బెజ్జంకి లక్ష్మణ్, పిట్టల శారద శ్రీనివాస్ ఎంపీటీసీలు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మండలంలోని ఆయాగ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ రూ.1.69 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని 17 గ్రామాల్లో నిర్మించిన క్రీడా మైదానాల్లో విద్యార్థులు, యువకులు ఆడేందుకు స్పోర్ట్స్, క్రికెట్, టీషర్టు కిట్లు, డంబుల్స్ సెట్లతో కలిపి 68 కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

'ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి'

శంకరపట్నం: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంఘీభావం

గన్నేరువరం: సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొలుపుల రవీందర్, నాయకులు సంఘీభావం తెలిపారు. డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఇక్కడ ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

గంగాధర: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఆశావర్కర్లు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వేతనాలను రూ.18 వేలకు పెంచడంతోపాటు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇక్కడ ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో సత్కారం

చొప్పదండి: మండల కేంద్రంలోబీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరయ్యారు. ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రవిశంకర్‌ను గజమాలతో సత్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, ఏఎంసీ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రవిశంకర్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

'క్రీడలతో మానసికోల్లాసం'



క్రీడాకారులతో ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. నియోజకవర్గంలోని ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాలలో త్రో బాల్, వాలీబాల్ పోటీలను సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. పోటీల్లో 30 త్రో బాల్ టీం, 30 వాలీబాల్ టీంలు పాల్గొన్నట్లు నిర్వహకులు తెలిపారు. జెడ్పీటీసీలు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, రవీందర్రెడ్డి, సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, మర్రి కొండయ్య, ఎంపీటీసీ కవిత, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి పోతన శ్రీనివాస్, నరసయ్య, కృష్ణవేని, శామల, రామానంద, ఈషా ఫౌండేషన్ వలంటీర్లు మమత, వాగేశ్వరి ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేత

గన్నేరువరం: బీఆర్ఎస్ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్‌గా మండలంలోని హన్మాజిపల్లికి చెందిన లింగాల మహేందర్‌రెడ్డి నియామకమయ్యారు. నియామపత్రాన్ని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుకు మహేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కో ఆర్డినేటర్ బద్దం తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మానసాదేవి ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

రామడుగు: మండలంలోని మోతె గ్రామ శివారులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కొట్టుకుపోగా రోడ్డు, వంతెన మరమ్మతు పనులు చేపట్టారు. శనివారం ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ పనులను పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. ఇక్కడ కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఊకంటి చెంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

✦ క్రీడా ప్రాంగణం ఆర్చీ కూల్చివేత

రామడుగు: మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ పరిధిలోని కిష్టంపల్లిలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్మించిన ఆర్చీని శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారని సర్పంచ్ జవ్వాజి శేఖర్ తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

✦ విస్తృత స్థాయి సమావేశం

ఇల్లందకుంట: బీజేపీ ఎమ్మెల్యే ప్రవాస్‌యోజన కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, అస్సాం రాష్ట్రం సొనారి నియోజకవర్గ ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కోన్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కోన్వర్‌ను తిరుపతిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. హుజూరాబాద్ కో ఆర్డినేటర్ పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, నాయకులు బింగి కర్ణాకర్, జ్యోస్న శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, షఫీఖాన్, రాజేందర్, అజయ్ పాల్గొన్నారు.

✦ నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి పరిధిలోని ఔదర్‌పల్లిలో శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం ధ్వజస్తంభ నిర్మాణ భూమిపూజ, నవగ్రహ, యజ్ఞశాల భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు.

✦ సహకార సంఘం ఎన్నిక

గంగాధర: మండలంలోని తాడిజర్రి గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఎన్నికలను శనివారం ఎన్నికల అధికారి టి.ప్రసూన నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా ఏగుర్ల ఆంజనేయులు, కార్యదర్శిగా ఈర్ల మహిపాల్, డైరెక్టర్లుగా సంబు పోచమల్లు, శ్రీనివాస్‌ను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. కురుమ సంఘంపెద్దలు పాల్గొన్నారు.

✦ నియామకం

శంకరపట్నం: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొముర‌య్య నియామకమయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

✦ ఆర్థికసాయం అందజేత

గంగాధర : మండలంలోని ఆచంపల్లి గ్రామానికి చెందిన గణేశ్ కొద్దిరోజుల క్రితం విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా బాధిత కుటుంబానికి లయన్స్‌క్లబ్ సభ్యులు దాతల సహకారంతో శనివారం రూ.50 వేలు ఆర్థికసాయంగా అందజేశారు. బాధిత కుటుంబానికి ఇల్లు లేకపోవడంతో గృహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లనున్నట్లు లయన్స్‌క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ సభ్యులు మోర భద్రేశం, పర్రెం లక్ష్మారెడ్డి, గుడి అనంతరెడ్డి, బాపురెడ్డి, కల్యాణ్, వేముల మల్లేశం, ఆళ్ల విజయేందర్‌రెడ్డి, శ్రీరాం శ్రవణ్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

✦ అన్నిరంగాల్లో బీసీలకు అన్యాయం

మానకొండూర్: బీసీలకు అన్నిరంగాల్లో అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సతీశ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 60 శాతం బీసీలుండగా అసెంబ్లీ సీట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందన్నారు. బీసీలకు 70 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

✦ మదర్ థెరిస్సా జయంతి

హుజూరాబాద్ : లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ కంటివెలుగు ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస కంటి ఆస్పత్రి ఆవరణలో శనివారం మదర్ థెరిసా జయంతి నిర్వహించారు. క్లబ్ సెక్రటరీ తిప్పారపు శ్రీనివాస్, కొత్తూరి రమేశ్ న్యాయవాది, మంద సతీశ్, రామకృష్ణ, శివకుమార్, రాజు, బుర్ర రాజయ్య, కార్తీక్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికే ఆదర్శమని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ మంగతాయారు అన్నారు. సెయింట్ మదర్ థెరిస్సా పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్, కుర్మాచలం రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

✦ ఉచిత వైద్యశిబిరం

గంగాధర: మండలంలోని మధురానగర్ చౌరస్తాలో శనివారం గంగాధర లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వివిధ పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.

మట్టి తరలింపును అడ్డుకోవాలి

రామడుగు: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామ శివారులో వరదకాలువ నుంచి నిత్యం 60 ట్రిప్పుల వరకు మట్టిని అక్రమంగా టిప్పర్లలో తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని హ్యూమన్ రైట్స్, హెచ్‌ఆర్పీఎం జిల్లా అధ్యక్షుడు పూలుకం నర్సయ్య, జిల్లా కార్యదర్శి మొగిలి సతీశ్, మన్నే శ్యాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకున్నా యథేచ్ఛగా మట్టి తరలిస్తూ కరీంనగర్ సమీపంలో దళారీలు అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు. అధికారులు అక్రమంగా తరలించకుండా అడ్డుకోవాలని వారు డిమాండ్ చేశారు.

'విజయవంతం చేయాలి'

హుజూరాబాద్ : ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించతలపెట్టిన మహాధర్నాను ఉపాధ్యాయ సంఘం బాధ్యులు విజయవంతం చేయాలని డీటీఎఫ్ స్టేట్ ఆడిట్ కమిటీ కన్వీనర్ వేల్పుల రత్నం శనివారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలను వెంటనే పరిష్కరించాలని, తమ డిమాండ్ల సాధనకు మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ సంఘం బాధ్యులు శ్రీరామ్ చక్రధర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రత్యేక పూజలు

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్‌లో నూతనంగా నిర్మించనున్న అయ్యప్పస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పాదుకాపీఠం విగ్రహాలు గ్రామానికి చేరుకోవడంతో అయ్యప్పస్వామి భక్తులు, గ్రామస్తులు విగ్రహాలను ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, అర్చకులు ఫణీంద్ర శర్మ, అయ్యప్పస్వామి భక్తులు, చంద్రమౌళి, వేంకటేశ్వర్లు, తదిరతులున్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రారంభం



చొప్పదండి: పట్టణంలో శనివారం కర్షక రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘాన్ని ప్రారంభించారు. మండలంలోని రైతులే ఉత్పత్తిదారులుగా సంఘం పూజచేసి ప్రారంభించగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై పాలకవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెల్మ ఎవన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెల్మ హన్మంతరెడ్డి, అమరగొండ శ్రీనివాస్, సీఎస్‌ఏ యాదవ రెడ్డి, రమేశ్, సత్యపాల్, రాజేశ్, వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

రామడుగు: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ భాస్కర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించారు. ఓటరు నమోదు ప్రక్రియ తీరును బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆర్ఐ బాలకిషన్, బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌రావుపేటలో..

మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు కేంద్రాన్ని శనివారం సర్పంచ్ సత్యప్రసన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

పోలింగ్‌బూత్‌ల సందర్శన

ఇల్లందకుంట: మండలకేంద్రంలోని పలు పాఠశాలలు, శ్రీ రాములపల్లి, లక్ష్మాజిపల్లి, కనగర్తిలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రాణి సందర్శించారు. ఆర్ఐ రవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన వారికి 'దళితబంధు' అందించాలి

హుజూరాబాద్ : నియోజకవర్గంలో దళితులకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దళిత బంధును అమలుచేయాలని దళిత బంధు సమన్వయ కమిటీ చైర్మన్, న్యాయవాది కొత్తూరు రమేశ్ కోరారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు నిబంధనలతో దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మొదటి దఫాలో రేషన్‌కార్డు లేకపోయినా దళిత బంధును వర్తింపజేయగా ప్రస్తుతం రేషన్ కార్డును పరిగణలోకి తీసుకొని దళిత బంధు నిలిపివేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన వారందరికీ దళిత బంధు పథకాన్ని అందించాలన్నారు. రెండోవిడత దళిత బంధు పథకానికి నిధులు విడుదల చేయాలని కోరారు.



మాట్లాడుతున్న కొత్తూరు రమేశ్

బీజేపీ గెలుపు ఖాయం

గన్నేరువరం: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని అస్సాం రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే దిగంత కలిత అన్నారు. గుండ్లపల్లి నుంచి మండలకేంద్రం వరకు శనివారం మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ అధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మండలకేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు, ఉద్యమకారుడు దరువు ఎల్లన్న, సొల్లు అజయ్‌వర్మ, గుర్రాల వెంకట్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ జగన్‌రెడ్డి, బూట్ల జగన్, సత్తయ్య, మహేందర్, రామచంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదలకు 'డబుల్ ఇళ్లు' అందించాలి



జమ్మికుంట: ఉపకులాల్లో నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందించాలని ఉపకులాల హక్కుల పోరాట సమితి హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సిరిపాటి వేణు, హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని నియమించారు. మండల అధ్యక్షుడిగా పాట్యాల మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం లింగయ్య, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్, రేవెల్లి వెంకటేశ్, వారణాసి జాన్, రేంద్ర ప్రశాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. హుజూరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు గోదారి కొమురయ్య, అంజి, సతీశ్ వర్మ, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.